TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 109 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.13.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే: డా. సంజయ్ కుమార్

రాయికల్ అమృత్ తెలంగాణ నవంబర్ 12: జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ రాయికల్ మండలం శ్రీరామ్ నగర్, భూపతి పూర్, వడ్డే లింగాపూర్, కట్కాపూర్ గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 45 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున, MPDO చిరంజీవి, MPO సుష్మ, AE ప్రసాద్, పాక్స్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, ముత్యం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, గన్నేరాజిరెడ్డి, మాజీ ఎంపీపీ సురేందర్ నాయక్ పాల్గొన్నారు.



## లింకు రోడ్డును పరిశీలించిన రెవెన్యూ అటవీశాఖ అధికారులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 12 జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు, ఇబ్రహింపట్నం మండల కేంద్రం శివారులో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు బుధవారం లింక్ రోడ్డును పరిశీలించారు. సర్వే నెంబర్ 18 లో ఇబ్రహింపట్నం నుండి యామపుర్ మీదుగా మల్లపుర్ మండలం లోని నడికుట గ్రామ శివారు వరకు వెళ్ళే రహదారిని ఇబ్రహింపట్నం మండల తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ సిహెచ్ గణేష్, అటవీ బిట్ అధికారి గాండ్ల మధుసూదన్ లు పరిశీలించారు.



రోడ్డుకు సంబంధించిన కొలతలు, హద్దులు పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక పంపారు.

## బీఆర్ఎస్ నాయకులను కవిత ప్రశ్నిస్తే బాగుంటుంది

నల్లగొండ. అమృత్ తెలంగాణ: పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులను కవిత ప్రశ్నిస్తే బాగుంటుందని. రోడ్డు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండలో కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై స్పందించి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జిల్లాకు చెందిన వ్యక్తి విద్యా శాఖ మంత్రిగా పనిచేసి మహాత్మగాంధీ యూనివర్సిటీలో కనీసం అడుగు కూడా పెట్టలేదన్నారు.నేను ఇప్పుడు రెండోసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టి సుమారు రెండేళ్లు అవుతుందని పేర్కొన్నారు.గతంలో మహాత్మగాంధీ యూనివర్సిటీ ఏర్పాటుకు,ఆ పేరు పెట్టడానికి కృషి చేసింది నేనే, ఇప్పుడు కొత్త కోర్సులు తెచ్చింది నేనే అని చెప్పారు.

బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ సీఎం చేతుల మీదుగా ఆర్లెడీ ప్రారంభించి సాగునీరు అందిస్తున్నాం. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ పనులు దురదృష్టవశాత్తు జరిగిన ఘటన ద్వారా ఆగాయి. మళ్ళీ పనులు మొదలు పెట్టేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడుతున్నాం. మొన్ననే ఏరియల్ సర్వే నిర్వహించామన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో సొంత ఖర్చులతో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాను. అక్కడున్న డాక్టర్స్ ను, వచ్చిన




పేషంట్స్ ను అడిగితే వాళ్ళే చెప్పేవారన్నారు..టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో జరిగిన దౌర్జన్యాలపై కవిత అప్పటి నాయకులను ప్రశ్నించాలని సూచించారు.

నిన్నటి వరకు జూబ్లీహిల్స్ ఎన్నికల బిజీలో ఉన్నాను. ఇవాళ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,పలు అభివృద్ధి పనుల పై సమీక్ష కోసం వచ్చిన..నాది షెడ్యూల్ ప్రోగ్రామే అనికవిత పర్యటన,ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. తీసింది నాకు అస్సలు తెల్వదు. అని వివరించారువిషయం తెలిసి.. నేను తర్వాత మున్సిపల్ అధికారులను ఆరా తీసానన్నారు

నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను ఏనాడు కక్ష్యా రాజకీయాలు చేయలేదు,ప్రోత్సహించలేదు. అని చెప్పారు.పార్టీలకు అతీతంగా నా దగ్గరికి ఎవరచ్చిన సాయం చేస్తా అన్నారు.

ఎన్నికలప్పుడే రాజకీయం..

తర్వాత అధికార పార్టీనా..ప్రతిపక్షమా అని చూడకుండా పనిచేసే వ్యక్తిని నేను అని కి తాబు ఇచ్చుకున్నారు.మర్రిగూడెం చౌరస్తా వద్ద నేను పెట్టించిన అంబేడ్కర్ ,జగ్జీవన్ గారి విగ్రహాల వద్ద కొంత మంది కాన్వాయ్ అడ్డుపడే ప్రయత్నం చేశారు..వారు ఎందుకు వచ్చారో కూడా తెల్వదు.మంత్రి కాన్వాయ్ కు అడ్డు వస్తారని పోలీసులు అదుపులోకి తీసుకొని ఉండవచ్చు అన్నారు..పోలీసులు,మున్సిపల్ అధికారులు వాళ్ల డ్యూటీ వాళ్ళు చేశారన్నారుఈ విషయంలో పోలీసులు ఎవరినైనా అరెస్ట్ చేస్తే..వదిలేయాలని చెప్పారు. నేను వ్యక్తిగతంగా ఎప్పుడూ ఎవరిని ఇబ్బంది పెట్టే వ్యక్తిని కాదు. అని వివరించారు.

# ఇటు పార్టీ.. అటు ప్రభుత్వంపై దృష్టి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తి కావస్తోన్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలకు మరో మూడేండ్ల సమయముంది కాబట్టి ఈలోగా ఇటు పార్టీని, అటు ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన మార్గదర్శనం చేసినట్టు తెలిసింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో మరింత సమన్వయం చేసుకోవటం ద్వారా జిల్లాల్లో పార్టీని పటిష్టం చేయాలనే సంకేతాలను ఆయన ఇచ్చారు. క్యాడర్‌లో జోష్ నింపడం కోసం 2034 వరకూ అధికారంలో ఉంటామంటూ సీఎం, పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేస్తున్న తరుణంలో అందుకనుగుణంగా వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలంటూ ఆయన ఆదేశించారు.

ఇందులో భాగంగా తొలుత స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవటం ద్వారా ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ జమానా మాదిరిగా పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నది సీఎం యోచన. అయితే బీసీ రిజర్వేషన్ల అంశం హైకోర్టు పరిధిలో ఉన్నందునదానిపై ఎప్పుడు విచారణ కొనసాగినా, '50 శాతానికి మించకుండానే రిజర్వేషన్లను అమలు చేస్తాం' అని న్యాయస్థానానికి చెప్పి, ఒప్పించాలని ఆయన భావిస్తున్నారు. ఆ రకంగా కోర్టు అనుమతి తీసుకుని, గత బీఆర్ఎస్ సర్కారు బీసీలకు అమలు చేసిన 23 శాతం రిజర్వేషన్లను ఖరారు చేస్తూనే, మిగతా 19 శాతాన్ని (బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే హామీ మేరకు) కాంగ్రెస్ పార్టీ నుంచి ఇవ్వటం ద్వారా ఎన్నికలకు వెళ్లాలన్నది వ్యూహంగా కనబడుతున్నది. తద్వారా స్థానిక ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని సీఎం ఆశిస్తున్నారు.

ఇక పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు వీలుగా తొలుత జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)లకు అధ్యక్షులను నియమించను న్నారు. జిల్లాల్లో, ప్రజల్లో పట్టుండి, పార్టీని సమర్థవంతంగా నడిపించగల యువ నాయకత్వాన్ని డీసీసీ అధ్యక్షులుగా నియమించాలని సీఎం, పీసీసీ చీఫ్ ఇప్పటికే నిర్ణయించారు. ఇదే విషయాన్ని పార్టీ అధిష్టానానికి సైతం




తెలిపినట్టు సమాచారం. ఇదే సమయంలో ఎన్నో ఏండ్ల నుంచి పార్టీని అంటిపెట్టుకుని, క్రియాశీలకంగా పనిచేసిన కీలక నేతలను నామినేటెడ్ పోస్టులు ఇచ్చి, సంతృప్తి పరచాలని హస్తం పార్టీ భావిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరిన తర్వాత ఆర్నెల్లపాటు పార్లమెంటు ఎన్నికలపైన్నే దృష్టి సారించారు. ఆ తర్వాత కొన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. ఇంకా 40 నుంచి 50 దాకా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటినీ పార్టీకి విధేయులైన, అర్హులైన వారితో భర్తీ చేయటం ద్వారా 'కష్టపడే వారిని తప్పకుండా గుర్తించి, గౌరవిస్తాం%ా%' అనే సంకేతాలను కిందిస్థాయి క్యాడర్‌కు ఇవ్వాలని అధికార పార్టీ నిర్ణయిం చింది. ఇలాంటి అంశాలన్నింటిపై చర్చించి, అధిష్టానం వద్ద అనుమతి తీసుకోవాలని సీఎం, పీసీసీ చీఫ్ నిర్ణయించారు.

'యూఎస్-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరం' సమావేశానికి హాజరుకావటానికి సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అయితే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా గురువారం ఉదయం హస్తినకు బయల్దేరి వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో వారిరువురూ కాంగ్రెస్ అధిష్టానంతో భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత నిర్మాణంతోపాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, ఆ ఎలక్షన్ కోసం మంత్రులు, ఎమ్మెల్యేలందరూ కలిసి కట్టుగా పని చేసిన తీరు తదితరాంశాలను వారు హైకమాండ్ దృష్టికి తీసుకుపోనున్నారని సమాచారం. వీలైతే పలువురు కేంద్ర మంత్రులను కూడా సీఎం కలవనున్నారు. అయితే ఇప్పటి వరకూ అపాయింట్‌మెంట్ల సమాచారమేమీ లేదని సీఎంవో వర్గాలు పేర్కొన్నాయి. గురువారం రాత్రికి రేవంత్, మహేశ్ ఇద్దరూ తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. శుక్రవారం ఉప ఎన్నిక ఫలితాల అనంతరం మరోసారి వారిద్దరూ ఢిల్లీ అవకాశాలున్నాయని ఆయా వర్గాలు పేర్కొన్నాయి.

## రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా రవాణా శాఖలో నిరంతర పర్యవేక్షణ ఉండేలా కార్యాచరణ ప్రణాళికను కఠినతరం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణ కోసం జిల్లాల స్థాయిలో 33 బృందాలు, రాష్ట్ర స్థాయిలో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా వాహన నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై పెనాల్టీతోపాటు ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణా శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ విధిగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఆ రోజు చేయాల్సిన పర్యవేక్షణ ప్రాంతాలపై ఆయా బృందాలకు ఉదయం ఆరు గంటలకు రవాణా శాఖ ఉన్నతాధికారుల నుంచి సమాచారం తెలపాలని కోరారు. ముఖ్యంగా ఓవర్ లోడింగ్ లారీలు, బస్సులు, మినరల్ ట్రాన్స్‌పోర్ట్‌లో ఇసుక, ఫ్లైయాష్, రాళ్లు, బిల్డింగ్ మెటీరియల్స్, వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్, చలానాలపై ఈ పర్యవేక్షణ బృందాలు తనిఖీలు చేస్తాయని వివరించారు. వాటికి అదనపు పెనాల్టీతోపాటు వాహనాలను సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక్కో బృందంలో డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐ ఇతర సిబ్బంది ఉంటారని వివరించారు. గత నెలలో రద్దు చేసిన చెక్ పోస్ట్‌ల్లో పనిచేసిన సిబ్బందిని కూడా ఈ తనిఖీల్లో పనిచేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ బృందాలు ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్లపై వేధింపులకు గురి చేయొద్దని ఆదేశాలు జారీ చేశారు.

పర్యవేక్షణ మార్గదర్శకాల్లో ప్రధానంగా

జేటీసీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడానికి జిల్లాల నుంచి ఎంవీఐ, ఏఎంవీఐలను నెలవారీ రొటేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీ చేయడానికి ఈ స్క్వాడ్‌ను ఉపయోగిస్తారు. జేటీసీ-హైదరాబాద్, డీటీసీలు ప్రభుత్వ సెలవు దినాలతోసహా అన్ని సమయాల్లో కనీసం ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం రోడ్డుపై ఉండే విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించేలా చూసుకోవాలి. హైదరాబాద్‌లోని జేటీసీ, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, సంగారెడ్డి డీటీసీలు ప్రతి వారం కనీసం రెండుసార్లు అంతర్రాష్ట్ర కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై తనిఖీలు నిర్వహించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలి.

ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ముఖ్యంగా భారీ వస్తువుల వాహనాలు, బస్సులు ఎల్లప్పుడూ సీజ్ చేయబడతాయి. ఓవర్ స్పీడ్ వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఓవర్‌లోడ్ గూడ్స్ వాహనాలను ఎల్లప్పుడూ సీజ్ చేయాలి. ముఖ్యంగా సీసీ బస్సులు, బహుళ ఈ-చలాన్లు/వీసీఆర్లు ఉన్న భారీ వస్తువుల వాహనాలను స్వాధీనం చేసుకుంటారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా తిరిగే వాహనాలు, ముఖ్యంగా



భారీ, మధ్య తరహా వస్తువుల వాహనాలు ప్రయాణీకుల వాహనాలు, విద్యాసంస్థల బస్సులు సీజ్ చేయబడతాయి. వస్తువుల వాహనాల్లో ఓవర్‌లోడింగ్ వాహనాలను స్వాధీనం చేసుకోవాలి.

సంబంధిత అధికారులు ప్రారంభ పాయింట్ల వద్దనే ఓవర్‌లోడింగ్ ముప్పును అరికట్టడానికి అమలు ప్రణాళిక వేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మైనింగ్ విభాగానికి ఓవర్‌లోడ్ వాహనాల వివరాలను కూడా తెలియజేస్తుంది. టిప్పర్లు, ఓపెన్ ట్రాలీ వాహనాలు వస్తువుల వాహనాలు దుమ్ము దులపకుండా టార్పాలిన్‌తో సరిగ్గా కప్పబడనీ వాహనాలపై చర్యలు, సీసీ బస్సుల్లో సీట్ల మార్పు, అత్యవసర నిష్క్రమణను నిరోధించడం వంటి అనధికార మార్పులు చేస్తే చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన ఈఐబీల జాబితాను సేకరించి, రోడ్లపై తిరుగుతున్నట్టు కనిపిస్తే వాటిని స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. గత వారం చేవెళ్ల బస్సు ప్రమాదం అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై తీసుకున్న చర్యలపై మంత్రి ఆరా తీశారు. వారం రోజుల వ్యవధిలో 2,576 వాహనాలపై కేసులు నమోదు చేశామని వివరించారు. ఇందులో ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 352 లారీలు, 43 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ సిబ్బందికి ప్రతి 30 మందికి ఒక బ్యాచ్ చొప్పున శిక్షణ ఇవ్వాలని సూచించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేలా కార్యాచరణ తీసుకోవాలని చెప్పారు. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇన్నోవేటివ్ కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. పిల్లల అవగాహన పార్కులను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత వైద్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కమిషనర్ ఇలంబర్తి, జేటీసీలు రమేష్, చంద్రశేఖర్, శివలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.163 కోట్లు విడుదల చేయండి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఎస్సీ, మైనార్టీ గురుకులాల డైట్, అద్దె బకాయిలు, మధ్యాహ్న భోజనం బకాయిలు రూ.163 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆర్థిక శాఖ అధికారులు, గురుకులాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ఎస్సీ గురుకులాలు, హాస్టళ్లు, ఇతర సంస్థలకు సంబంధించిన డైట్, అద్దె, కాస్మోటిక్స్ బకాయిలకు సంబంధించి రూ.51.36 కోట్లు విడుదల చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. వాటితోపాటు రాష్ట్రంలోని అన్ని మైనార్టీ గురుకులాలు, మైనార్టీ విద్యాసంస్థలకు సంబంధించిన డైట్, అద్దె బకాయిలు రూ.47.61 కోట్లు విడుదల చేయాలని ఆదేశించామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.63.92 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించామని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో, వైవిధ్యంతో కూడిన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే గురుకులాలు, వసతి గృహ విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు రూ.200 పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

# ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించాలి : రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య




హాజరైన ఉమ్మడి జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం ద్వారానే గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కమిషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం అత్యవసరమని తెలిపారు. నిధుల వినియోగం పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని, పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజల ప్రాథమిక అవసరాలపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర నిధుల ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యం ఫలాలు సామాన్య ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించబడాలని పేర్కొన్నారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ, అటవీ, చిన్నతరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం వంటి రంగాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాదులని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో, సమగ్ర ప్రణాళికతో పనిచేస్తే స్థిరమైన గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిధిలోని పంచాయతీల ఆదాయం, వ్యయాల స్థితి, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం, పేదరిక నిర్మూలన, గ్రామీణ గృహనిర్మాణం, విద్యుత్, తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవిలను అధికారులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సోమ రాజేశ్వర్, ఫైజాన్ అహ్మద్, దీపక్ తివారి, ఆర్డీఓ స్రవంతి, పంచాయతీ రాజ్, శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మనిషి స్ఫూర్తితో ఐక్యతకు పునరంకితం

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యత మార్చ్.



జ్యోతి వెలిగిస్తున్న ఎంపీ జి నగేష్




జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీ ఎమ్మెల్యే

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి దేశ ఐక్యత, ఏకతా, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ఆదిలాబాద్ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని "మై భారత్" సంస్థ సమన్వయంతో ఉదయం ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి రెవెన్యూ గార్డెన్స్ వరకు "ఐక్యత మార్చ్" పాదయాత్రగా నిర్వహించారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'వందేమాతరం, జైహింద్' నినాదాలతో నగరమంతా మార్మోగింది. దేశ ఐక్యతకు అంకితభావంతో యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించారు. అనంతరం రెవెన్యూ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశాన్ని పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ యువత దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. పటేల్ కల దేశం ఐక్యంగా, శక్తివంతంగా ఉండటం, దాన్ని నెరవేర్చడం మన అందరి బాధ్యత అన్నారు.

**ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ,**

దేశ సమైక్యత వెనుక పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయి. యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ దేశ ఏకతకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను, అధికారులను శాలువా, జ్ఞాపకలలో సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థుల దేశభక్తి నృత్యాలు అందర్నీ అలరించాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాటుచేసిన యూనిటీ మార్చ్ సెల్ఫీ పాయింట్ దగ్గర ఫోటోలు దిగారు. సంతకాలు చేశారు. కార్యక్రమ సమన్వయకర్తగా జిల్లా ఇన్‌చార్జి యువజన అధికారి శైలి బెల్లాల్, డీ.పి.ఆర్.ఓ విష్ణు వర్ధన్, డి.వై.యస్.ఓ

ంజక్కుల శ్రీనివాస్ సమన్వయం వహించారు కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ విద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సమగ్ర సదుపాయాలే విద్యా ప్రమాణాల పెరుగుదలకు పునాది: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల పనులను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, తలమడుగు, తాంసి, ఉట్నూర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాల పురోగతిపై కలెక్టర్ రెండవ దశ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి పాఠశాలల్లో సమగ్ర మౌలిక సదుపాయాలు తప్పనిసరి అన్నారు. పాఠశాలల్లో సమగ్ర సదుపాయాలు ఉంటేనే విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి. ఇప్పటికే అనేక పనులకు నిధులు విడుదలైనందున అధికారులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విద్య, ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తే నిర్ణీత గడువులో లక్ష్యాలు చేరుకోవచ్చని అన్నారు. అలాగే, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, మిషన్ భగీరథ కనెక్షన్లు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, తరగతి గదుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక సౌకర్యాలపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలల పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించి, పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యను బట్టి మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, ఒక యూనిట్ కు 2 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందన్నారు. యుడైస్ పోర్టల్ లో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నవీకరణ చేయాలన్నారు. EGS నిధుల ద్వారా చేపట్టే పనులకు త్వరగానే డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. పనుల నాణ్యతతో చేపట్టాలని, లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాల పనుల రికార్డును నమోదు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాఠశాలల వారీగా విద్యుత్ కనెక్షన్లు, త్రాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, LPG కనెక్షన్లు, కిచెన్ షెడ్లు, ప్రహరీ గోడలు, తరగతి గదుల మరమ్మత్తులు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వర్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, కోఆర్డినేటర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదు జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాల కోసం అవసరమైన మీసేవ ధ్రువపత్రాలు (నివాసం, ఆదాయం, EWS, EBC, OBC, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం, జననం/మరణం లేట్ రిజిస్ట్రేషన్ మొదలైనవి) పొందడానికి ఇకపై నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నోటరైజ్డ్ అఫిడవిట్ అడగడం వలన పేద ప్రజలకు అదనపు ధన వ్యయం, సమయ నష్టం జరుగుతున్నదని జిల్లా యంత్రాంగం దృష్టికి రావడంతో, ఇకపై అలాంటి అఫిడవిట్‌లు లేదా గజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ సమర్పించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. ఇవి లేని పక్షంలో సెల్ఫ్ అఫిడవిట్ జతపరిచినచో తహసీల్దార్‌లు సర్టిఫికేట్‌లను త్వరితగతిన ధృవీకరించి జారీ చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అయితే, ఈ సడలింపును దుర్వినియోగం చేసి తప్పుడు పత్రాలు సమర్పించే వారిపై సంబంధిత సర్టిఫికేట్ రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వివరాల కోసం e-డిస్ట్రిక్ట్ మేనేజర్ బి. రవి (ఫోన్: 9989201470)ని సంప్రదించాలని సూచించారు. అయితే ఈ మినహాయింపు కుల ధ్రువీకరణ పత్రాలకు వర్తించదని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కోళ్ల పంపిణీ



కోళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పాటేల్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 12 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని నరసింహ నగర్ తండా గ్రామంలో పి.వి. నరసింహ రావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్ రాజేంద్రనగర్ హైదరాబాద్, వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన రైతుల పేదరిక నిర్మూలన మరియు పోషకాహార లోపం కోసం పౌల్ట్రీని ప్రోత్సహించడంలో భాగంగా రాజశ్రీ కోళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, పాల్గొని రాజశ్రీ కోళ్ల పంపిణీ చేయడం జరిగింది.

# వడూర్ లో బాధిత కుటుంబాలను పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన సయ్యద్ హష్మత్ గారి తండ్రి మరియు అదే గ్రామానికి చెందిన మాజీ పెద్ద కాపు రంగుడ్ల చిన్న రాజేశ్వర్ ఇటీవలే మృతి చెందగా ఈ రోజు వారి ఇంటికెళ్ళి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట బోథ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంతరావు ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి పాలశంకర్,ఆసిఫ్,ఇసాక్,కపిల్ దేవ్ బొలిశెట్టి రాములు,మురళి గౌడ్, ఎండి సద్దాం, షకీల్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కౌలు రైతులు వెంటనే పంట నమోదు పూర్తి చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి జిల్లాలోని కౌలు రైతులు, అలాగే డిజిటల్ సంతకం లేని భూములు, పీపి (PP) భూములు, పార్ట్-3 భూములు కలిగిన రైతులు కనీస మద్దత్తు ధర (MSP)కు తమ పంటను విక్రయించే అవకాశాన్ని కోల్పోకుండా తక్షణమే పంట నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. కౌలు పై ప్రత్తి పంట పండించిన రైతులు, తమ పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి నమోదు చేసుకోవాలంటే, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) వద్ద తమ కౌలు వివరాలను నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియలో రైతులు కౌలు చీటీ, తమ స్వీయ వివరాలు, పట్టాదారు వివరాలు సమర్పించాలన్నారు. నమోదు సమయంలో పట్టాదారు మొబైల్ నంబర్‌కు OTP వస్తుందని, ఆ OTPని వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేయాలని సూచించారు. అనంతరం కౌలు ఒప్పంద పత్రం సమర్పించిన తర్వాత కౌలు పంట నమోదు పూర్తి అవుతుందని వివరించారు. నమోదైన రైతుల వివరాలు 'కపాస్ కిసాన్' యాప్‌తో అనుసంధానం అవుతాయని, ఆ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రాలలో ప్రత్తి పంటను కనీస మద్దత్తు ధరకు అమ్ముకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా, డిజిటల్ సంతకం లేని భూములు, PP భూములు, పార్ట్ – 3 భూములు కలిగిన రైతులు కూడా తమ మొక్కజొన్న, సోయాబీన్, ప్రత్తి పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మాలంటే, తమ పంట వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పనిసరిగా నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్ముకోవాలి. దీనివల్ల వారికి సరైన మద్దత్తు ధరతో పాటు ప్రభుత్వ రక్షణ కూడా లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# బహ్రెయిన్ లో జగిత్యాల యువకుడు ఆత్మహత్య.



కల్యాణ్ ( ఫైల్ ఫోటో) శోక సంద్రంలో కుటుంబం

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 12: బహ్రెయిన్‌లో జగిత్యాల టౌన్‌కు చెందిన అనుమాండ్ల కల్యాణ్ (26) అనే యువకుడు తన పుట్టినరోజు నాడే ఆత్మహత్య చేసుకున్నాడు. 10 నెలల క్రితం బహ్రెయిన్ వెళ్లి కార్ వాష్ క్లీనర్‌గా పనిచేస్తున్న కల్యాణ్, మెరుగైన పని కోసం వర్కింగ్ వీసా కోసం డబ్బులు చెల్లించగా, మోసపోయినట్లు తెలుస్తోంది. ఈ కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు. మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో సంతోషంగా మాట్లాడిన కల్యాణ్, బుధవారం మృతి చెందాడనే వార్తతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో ఉన్నారు. మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు కుటుంబం ప్రయత్నిస్తోంది.

# కారు ఢీకొనడంతో ఒకరు మృతి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 12 అమృత తెలంగాణ కుంటాల మండలంలోని దౌనల్లి గ్రామానికి చెందిన సాకటి లక్ష్మణ్, 52 అనునతడు నిన్న ఉదయం లోకేశ్వరంలో ఫంక్షన్ ఉందని చెప్పి ఇంటి నుండి బయలుదేరగా మార్గమధ్యలో అర్లి ఎక్స్ రోడ్ దాటుతుండగా అంతలో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పాఠన్ గౌస్ ఖాన్ అను నతడు తన కారును అతివేగంగా అజాగ్రత్త నడుపుతూ లక్ష్మణ్ యొక్క మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా లక్ష్మణ్ కింద పడగా అతని తలకు మరియు ఇతర శరీర భాగాలకు గాయాలు కాగా వెంటనే చికిత్స గురించి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మల్కు తరలించినారు చికిత్స అనంతరం ఈరోజు తన భార్య సాకటి ఆడేల్ల తగు చర్య గురించి పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు దరఖాస్తు ఇవ్వగా ఏఎస్ఐ శంకర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# గంజాయి విక్రయించిన,సేవించిన కఠిన చర్యలు తప్పవు. కోరుట్ల సీఐ: సురేష్ బాబు



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 12: కోరుట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసి గంజాయి విక్రయిస్తున్నట్లు నిర్ధారించి స్టేషన్ కు తరలించినట్లు కోరుట్ల సిఐ సురేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ సీసీఎస్ సిఐ ఎం శ్రీనివాస్ వారి సిబ్బంది, కోరుట్ల ఎస్సై ఎం, చిరంజీవి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 210 గ్రాముల గంజాయిని, రెండు సెల్ ఫోన్ లను కూడా స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇందులో మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయిని ఎవరు సేవించిన, విక్రయించిన, రవాణా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని సిఐ తెలిపారు. ఈ కేసులో కోరుట్ల కు చెందిన కార్ మెకానిక్ షేక్ అమన్ఏ ఫైజు రజా, డిగ్రీ స్టూడెంట్ ముఖీం ఏ ముక్తర్ లను అరెస్ట్ చేయగా, మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని ఆయన తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ వరప్రసాద్

**రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు**



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 12 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ బుధవారం డబ్బ గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులకు కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి క్వింటాలుకు ఎ గ్రేడ్ ధర 2320, బి గ్రేడ్ ధర 2300 పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన హారిని



మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 12: మెట్పల్లి విస్ డమ్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న వెలగందుల హరిణి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల పిటి హరీష్ తెలిపారు. బుధవారం కరీంనగర్లో జోనల్ స్థాయిలో నిర్వహించిన పోటీలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు ఈనెల 14న సికింద్రాబాద్లోని జింఖానా స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం పలువురు ప్రముఖులు అభినందించారు.

# భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డ్ తీసుకోండి.: సహాయ కార్మిక కమీషనర్.జగిత్యాల.

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 12: జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు తెలియజేయునది వాస్తవమైన నిర్మాణ కార్మికులు మాత్రమే మీసేన ద్వారా 110రూ?లు చెల్లించి 5సం।।ఎల కాలపరిమితికు లేబర్ కార్డుని పొందగలరు మరియు వాస్తవమైన నిర్మాణ కార్మికులు మాత్రమే భవన నిర్మాణ సంక్షేమ మండలి అందించు పథకాల క్రింద 38 రూ?లు చెల్లించి మీ సేవ లో దరఖాస్తు చేసుకుని సహాయ కార్మిక అధికారులు జగిత్యాల మరియు మెట్పల్లి కార్యాలయములో నేరుగా దరఖాస్తుని సమర్పించగలరు. ఈ విషయలో మద్యవర్తులను, దళారులను సంప్రదించవద్దని విన్నపము చేసుకుంటూ మరియు మీసేవ కార్యాలయములో అధిక ఫీజులు వసూలు మొదలగు ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా సహాయ కార్మిక కమీషనర్ కార్యాలయము, కలెక్టరేట్ జగిత్యాల నందు 9492555250 ని కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరని కోరుతున్నాము

# వనం చిత్ర దర్శకుడు పూసల రాజ్ నరేందర్కు సన్మానం.




మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 12: మెట్పల్లి జ్ఞానోదయ డిగ్రీ కళాశాల వారి ఆధ్వర్యంలో మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి చెందిన పూసాల రాజ్ నరేందర్ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం ప్రకృతిని భావజాలంతో రూపొందిన కలివి వనం చిత్రం ఈనెల 21న విడుదల కావస్తున్న సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ పోస్టర్లు విద్యార్థులచే ఆవిష్కరించారు. అనంతరం మన పరిసర ప్రాంతానికి జగ్గాసాగర్ గ్రామానికి చెందిన మన ప్రాంత వ్యక్తి చిత్ర దర్శకుడిగా దర్శకత్వం వహించిన సందర్భంగా దర్శకుడు పూసాల రాజ్ నరేంద్ర ను ఘనంగా సాల్వతో సన్మానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రాణాధారం పంచభూతాలను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత. మన ప్రాంత వ్యక్తి దర్శకత్వం వహించడం మనకెంతో గుర్తింపు వస్తుందని కాబట్టి మనందరం సినిమా చూసి ప్రతి ఒక్కరూ ఈ చిత్రం గురించి పలువురికి తెలపాలని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం సినిమా దర్శకుడు పూసాల రాజ్ నరేంద్ర మాట్లాడుతూ వన సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ చిత్రం రూపొందించాం. రాబోయే తరాలకు హరిత వాతావరణం అందించడం మనందరి లక్ష్యంగా ఉండాలి ఉద్దేశంతో తీసిన చిత్రం కావున విద్యార్థులు అందరూ సినిమా చూసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపకులు రాజకుమార్,శివ,రమేష్, విక్రమ్,భవాని,రాజపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతనంగా ఎన్నికైన జిల్లా, అర్బన్ కార్యవర్గానికి సన్మానం





జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 12 : రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు కర్బుజా రవీందర్ ని వారి కార్యవర్గ సభ్యులైన ప్రధాన కార్యదర్శి కొలిచల రవీందర్ ఫైనాన్స్ సెక్రటరీ గుండేటి గంగాధర్ అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్ రావు లను మరియు కార్యవర్గ సభ్యులను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్లా గంగ రాజం కరబూజ రవీందర్ మాట్లాడుతూ భారత్ సురక్ష సమితి చేస్తున్న సేవలను కొనియాడారు తాము కూడా సమాజ సేవలో భాగస్వాములమవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల్ సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం తపస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వీరితోపాటు సమరసతా వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు అరవ లక్ష్మి భారత్ సురక్ష సమితి నాయకులు కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు మాజీ కౌన్సిలర్ బండారు మల్లికార్జున్ కొత్తకొండ బాలన్న గాదాసు భూమన్న అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ శమీయుద్దీన్ కురిషిద్ అలీ నరేందుల శ్రీనివాస్ ఎడమల వెంకటరెడ్డి బొందుకూరి శ్రీనివాస్ పుప్పాల సత్యనారాయణ గణపతి నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై కీలక అప్డేట్

నిర్మల్ జిల్లా నవంబర్ 12 అమృత్ తెలంగాణ – సర్పంచ్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై TPCC అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో 2,3 రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు అంతా కలిసి నిర్వహించే భేటీలో ఈసారి కచ్చితంగా ఒక నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

# వెలగనిద్దాం దాంపత్యదీపం దేదీప్యంగా

**మహిళల సంరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం : జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల**






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం తేది: 12.11.2024 ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భరోసా సెంటర్లో భరోసా కౌన్సెలింగ్ ద్వారా తిరిగి కలుసుకున్న అన్ని జంటల తో జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఆధ్వర్యం లో వాణి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథి గా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలో తొలి మహిళా ఎస్పి గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అంటూ నిర్మల్ పట్టణంలో భరోసా సెంటర్ ను ప్రారంభించి అక్కడ ఉద్యోగస్తుల ను నియమించుకుని అందరూ అందుబాటులో ఉండే విధంగా నిరంతరం ఎస్పి డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ స్వీయ పర్యవేక్షణలో భరోసా కేంద్రమును దానిలో షి టీమ్ తో నడుపుచున్నారు. ఇక్కడ చిన్న చిన్న సమస్యలతో, క్షణికావేశంలో, చిన్న చిన్న మనస్పర్థలతో, కుటుంబ కలహాలతో దూరంగా ఉంటున్న కుటుంబ సభ్యులకు మరియు భార్య భర్తలకు భరోసా కేంద్రం లోని నిశ్నాతులచేత, ఒక ఇన్స్పెక్టర్ మరియు మహిళా ఎస్ఐ పర్యవేక్షణలో కౌన్సెలింగ్ ఇప్పించటం జరుగును. వారు చెప్పిన మాటలు ఓపిగ్గా విని ఒక సారి చెపితే వినకపోతే మరల మరల పిలిపించుకొని వారిని ఒకటి చేయటమే ద్యేయంగా పని చేయటం జరుగుతుంది. వీరి కృషి ఫలితమే ఇప్పటి వరకు 110 జంటల కుటుంబ జీవితాలను నిలబెట్టటం జరిగింది. కలిసిన జంటల మరియు వారి కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. వీరందరూ ఎస్పి గారి స్వీయ నేతృత్వం లో పని చేస్తున్న జిల్లా షి టీమ్ యొక్క సేవలను కొనియాడారు. ఓపికతో మా బాధలు వినటమే కాకుండా మమ్మల్ని ఒకటి చేయటానికి భరోసా సభ్యులు చేసిన కృషి మరువలేనిది అని కొనియాడారు. మా బాధలు మా కుటుంబ సభ్యులే వినేవారు కాదు, సమాజం లోని కొంత మంది సూటి పోటీ మాటలతో మానసికంగా హీసించేవారు. కానీ షి టీమ్ సభ్యులు ఓపికతో మా కుటుంబ పెద్దల్లగా విని ఇరువురుని సర్దిచేపటమే కాకుండా జీవితాంతం కలిసి ఉండేలా సూచనలు ఇవ్వటం హర్షించదగ్గ విషయం అన్నారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ....,

మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జిల్లా షి టీమ్ సేవలు అందిస్తుందని అన్నారు. జిల్లాలోని ఏ ప్రాంతమైనా సరే తప్పకుండా పోలీసులు ఇంటి వారిలాగా పరిగణించి ఏ సమస్య వచ్చినా చెప్పుకుంటే తప్పకుండా సమస్యకి పరిష్కారాన్ని చూపేలా ప్రయత్నం చేయడంలో నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం 100% పని చేస్తుంది అనే నమ్మకం మీలో కలగాలి ఎందుకంటే దాంపత్య జీవితం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు పంచే లాగా ఉండాలి తప్పితే సమస్యల వల్ల విడిపోయి దూరంగా ఉండడం ఇరువురికి ఎంత బాధని కలిగిస్తుందో ప్రతి ఒక్కరికి తెలుసు అని అందుకొరకై ఇలాంటి సమస్య వచ్చినా తప్పకుండా భరోసా సెంటర్ లోని షి టీమ్ సిబ్బందిని గాని లేదా జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయంలో వచ్చి చెప్పిన కూడా తప్పకుండా తోడుగా ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామని హామీ ఇస్తున్నాను. అలా అని పోలీసులు వారి జీవన శైలి సైతం అందరికీ తెలిసిందే వృత్తి ధర్మానికి న్యాయం చేయాలని కోణంలో ఆలోచిస్తూ చాలా సందర్భాల్లో తమ సొంత కుటుంబాలకు కూడా ఇవ్వలేని సమయాన్ని నిర్మల్ జిల్లా ప్రజల కోసం కేటాయిస్తున్నారు అందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నాను. జిల్లాలో అన్ని ప్రదేశాలనుండి ముఖ్యంగా ముధోల్ మరియు భైంసా పరిసర ప్రాంతాల వారు నిర్మల్ కి రావటం కష్టంగా ఉంది ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ భైంసా లో కూడా ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ కోసం షి టీమ్ సిబ్బందిని ప్రతి బుధవారం భైంసా లోనీ క్యాంప్ ఆఫీసు లో కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నారు. దీని ద్వారా అక్కడి ప్రజల చాలా సంతోషంగా ఉన్నారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్ లో నమోదైన పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్ లో కేసు నమోదు మొదలుకొని, చివరివరకు అన్ని తానై వెన్నంటి ఉంటూ, బాధిత మహిళలకు అండగా ఉంటుందని అన్నారు. మహిళలు మరియు పిల్లల పై జరిగే నేరాలను, హింసను తగ్గించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని కావున మహిళలు, యువతులు, బాలికలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల . తెలిపారు.

ఇక్కడ షి టీం సభ్యులు కూడా ఉన్నారని వారు బాలికల, మహిళల, విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన, మానసికంగా, శారీరకంగా హింసించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని వారు మైనర్ గా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం, మేజర్ గా అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, సూచించారు. ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా, బాలలను అక్రమ రవాణా, బాలలను అక్రమ దత్తత లాంటివి చేయకూడదని ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్టు మీకు దృష్టికి వస్తే వెంటనే జిల్లా షీటీమ్ నెంబర్ 8712659550 నెంబర్ కు, లేదా డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథి గారు శ్రీమతి శ్రీవాణి గారి చేతులమీదుగా జిల్లా షి టీమ్ సిబ్బంది కి ప్రశంసా పత్రాలు ఇచ్చి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇనిస్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్.ఎస్ఐ లు, మహిళా ఎస్ఐ సుమాంజలి, జ్యోతిమణి, పెర్సిస్, సుప్రియ, శ్రావణి, జిల్లా పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, భరోసా సెంటర్ సిబ్బంది, షి టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక దాడి కేసులో ఇద్దరు నిందితులకు 20 ఏళ్ల జైలుశిక్ష



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : స్నేహితుని భార్యను అపహరించి లైంగిక దాడి చేసిన ఇద్దరు నేరస్తులకి జైలు శిక్ష విధిస్తూ నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ / సెషన్స్ జడ్జి శ్రీమతి ఎస్. శ్రీవాణి గారి న్యాయస్థానంలో నేడు (12.11.2025) తీర్పు ఇచ్చారు. ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నంబర్ 118/2017, స్పెషల్ సెషన్ కేసు నంబర్ 122/ 2022లో నిందితులైన ఇద్దరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి రూ.5,000/- చొప్పున జరిమానా విధించారు.

**వివరాలు ఇలా ఉన్నాయి:**

ఈ కేసు 2017 సంవత్సరంలో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 376(D), 366 r/w 34 IPC సెక్షన్ల కింద నమోదు చేయబడింది.

**నిందితులు:**

1. దండుగుల ధర్మపురి S/o నర్సయ్య, వయస్సు 20 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: వ్యవసాయం, నివాసం: పాత ఎల్లాపూర్ (వి), ఖానాపూర్ మండలం.
2. కుంచెపు గంగాధర్ S/o గంగారం, వయస్సు 20 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: కూలీ, నివాసం: పాత ఎల్లాపూర్ (వి), ఖానాపూర్ మండలం.

**తీర్పు:**

పైన తెలిపిన ఇద్దరు నిందితులకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి రూ.5,000/- జరిమానా, మొత్తం రూ.10,000/- విధించినట్లు శ్రీమతి ఎస్. శ్రీవాణి గారు, ప్రిన్సిపల్ జిల్లా / సెషన్స్ జడ్జి, నిర్మల్ తీర్పు ఇచ్చారు.

**ఈ సందర్భంగా ఎస్పీ డా: జి.జానకి షర్మిల మాట్లాడుతూ...**

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని ఎస్పీ తెలిపినారు.. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు మరియు విచారణ అధికారులు ఏ.అశోక్ , మరియు డ్యూటీ ఆఫీసర్స్ అయిన ASI – డల్లు సింగ్, ప్రభాకర్ HC, రాజ శేఖర్ PC, లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## గోదురు కళాశక్తి ,శాంతినికేతన్ స్కూల్ ఆధ్వర్యంలో అందె శ్రీ కి నివాళులు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 12 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామంలో మంగళవారం కళావేదిక వద్ద, అందెశ్రీ ఎల్లయ్యకు గోధురూ కళాశక్తి, శాంతినికేతన్ స్కూల్ ఆధ్వర్యంలో అశ్రు నివాళ్లు అర్పించారు ,చదువు లేని స్వయం ప్రతిపత్తి (జ్ఞానం) కలిగిన అందే శ్రీ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి, పోసిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం, ప్రజలు ఉన్నంతవరకు పాడుకునే పాట మాయమైపోతున్నడమ్మా మనిషి అన్నవాడు అంటూ ఇలాంటి ఎన్నో అద్భుతమైన పాటలను అందించిన అందెశ్రీ భౌతికంగా దూరమైన మాయమైపోయిన యావత్ ప్రజల గుండెల్లో పాట, మాట రూపంలో బ్రతికే ఉన్నాడు, కొమ్మ చెక్కితే బొమ్మరా కొలిచి మొక్కితే అమ్మ రా అనే ప్రకృతిలోనే చెట్లను స్త్రీకి అనువయించి చెప్పిన మహనీయుడు తెలంగాణ ఉద్యమంలో నైజాముని పైజామా ఊడగొట్టింది తెలంగాణ ఎల్లకాలం ఏలడానికి ఆన అయ్య జాగిర అంటూ ,తెలంగాణ ప్రజల్లో ఉత్తేజం నింపి ఉద్యమాలకు ఊపిరి పోసిన ఆయన మాటలు చిరస్మరణీయం అంటూ పలువురు స్మరించుకున్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి సినీ నటులు గోదూరు మురళి, వేముల లింగారెడ్డి, వి డి సి అధ్యక్షులు ఎడిపల్లి వెంకటస్వామి, మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బురం సంజీవ్ బండి రాజేష్ ,సోమ భూమన్న, అనంతం, రమేష్, ఎర్రన్న ,శంకర్, లింగన్న, కథలు నరసయ్య శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు కరస్పాండెంట్ భురం నారాయణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణకు చర్యలు

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం అయిన మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు బ్యారేజీల ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులను అధికా రులను అడిగి తెలుసుకున్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ.



చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కలవకుంట్ల సంజయ్.

కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 12: కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. రూ. 1,43,16,588 విలువైన 143 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు రూ. 2,98,000 విలువైన 13 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రజలకు తులం బంగారం ఇంతవరకు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు.

## 15న జరిగే బీసీ (ఆక్రోశ) మహాసభను విజయవంతం చేయండి

### జిలా(జాక్)అధ్యక్షుడు: మానాల కిషన్ పిలుపు



జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 12: జిల్లా (జాక్) అధ్యక్షుడు మానాల కిషన్ బుధవారం పాత్రికేయుల సమావేశంలో, ఈ నెల 15న కామారెడ్డిలో జరిగే బీసీ (ఆక్రోశ) మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కామారెడ్డిలో నవంబర్ 15, శనివారం మధ్యాహ్నం సత్యం పంక్షన్ హాల్లో ఈ సభ జరుగుతుంది. జగిత్యాల జిల్లా నుండి బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజానీకం భారీ సంఖ్యలో తరలిరావాలని జాక్ నాయకులు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్, కార్యదర్శి సల్లూరి రాజు గౌడ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, నాయకులు నాగుల కిషన్ గౌడ్, చెట్టే రాజేశ్వర్, చిగుళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## పోలాస వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం

కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 12: కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో పొలాస వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు %చీూ% కార్యక్రమంలో భాగంగా 3వ రోజున 'పరిసరాల పరిశుభ్రత' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో ప్లాస్టిక్, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛమైన గ్రామం అనే నినాదాలతో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించి, చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పొలాస కళాశాల ప్రొఫెసర్లు రత్నాకర్, అర్చన, గ్రామ సెక్రటరీ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.



## పోస్ట్ ఆఫీస్ పథకాలపై అవగాహన కార్యక్రమం

### 750తో 15 లక్షల ఇన్సూరెన్స్: పోస్ట్ మాస్టర్ మౌనిక.



అవగాహన కల్పిస్తున్న పోస్ట్ మాస్టర్ మౌనిక

కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 12: కోరుట్లకోరుట్ల నియోజకవర్గం, కోరుట్ల మండలం, యూసఫ్ నగర్ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ పథకాల ప్రయోజనాలపై బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మౌనిక ప్రజలకు బుధవారం వివరించారు. ముఖ్యంగా రూ.750తో లభించే రూ.15 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, కార్, బైక్ ఇన్సూరెన్స్, మహిళా సంఘాల నెలవారీ పొదుపు జమ, సుకన్య సమృద్ధి యోజన, రికరింగ్ డిపాజిట్లు, సేవింగ్ ఖాతాల గురించి తెలియజేశారు. ఇట్టి సదవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


## జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

## నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!

మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యూజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహ, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉ



ంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

## రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్

కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు



అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,




## సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com